## సరస్వతి సమ్మాన్

కేరళకు చెందిన ప్రముఖ కవి ప్రభా వర్మకు 'సరస్వతి సమ్మాన్-2023' పురస్కారం లభించినట్లు కేకే బిర్లా ఫౌండేషన్ మార్చి 18న ప్రకటించింది. ఆయన రచించిన 'రౌద్ర సాత్వికం' నవలకు ఈ పురస్కారం దక్కింది. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, అత్యున్నత స్థాయి సాహితీ పురస్కారంగా దీన్ని పరిగణిస్తారు. ఈ పురస్కారాన్ని 1991లో ఏర్పాటు చేశారు. మలయాళంలో రచించిన ఈ నవల 2022లో ప్రచురితమైంది.

# పోక్సో యాక్ట్-2012 అమలు తీరును పర్యవేక్షించే కమిషన్?

గ్రూప్స్ ప్రత్యేకం

1. స్టేట్‌మెంట్స్
ఎ. బాలల హక్కుల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 1984లో బాలల జాతీయ విధానాన్ని రూపొందించింది
బి. రాష్ట్ర ప్రభుత్వం 2003లో బాలల జాతీయ చార్టర్‌ను రూపొందించింది
సి. కేంద్ర ప్రభుత్వం 2005లో బాలల జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది
**పై వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

2. **2011 జనాభా లెక్కల ప్రకారం 0-6 సంవత్సరాల వయస్సు గల బాలబాలికల లింగ నిష్పత్తి?**
1) 1000:914 2) 1000:932
3) 1000:943 4) 1000:988

3. స్టేట్‌మెంట్స్
ఎ. అంతర్జాతీయ బాలికల దినోత్సవం అక్టోబర్ 11
బి. జాతీయ బాలికల దినోత్సవం జనవరి 24
సి. తెలంగాణ బాలికల సంరక్షణ సాధికారత సంస్థ 2015
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

4. **చట్టం, సంవత్సరాలను జతపర్చండి?**
ఎ. బాలికలపై లైంగికదాడుల నియంత్రణ 1. 2000
బి. బాలల న్యాయ సవరణ చట్టం 2. 1872
సి. బాలిక శిశు హత్య నిషేధ చట్టం 3. 1994
డి. లింగ నిర్ధారణ నిషేధ చట్టం 4. 2012
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-2, సి-1, డి-3
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-3, బి-4, సి-2, డి-1

5. **1991-2000 మధ్య కాలాన్ని బాలికల దశాబ్దంగా ప్రకటించిన సంస్థ?**
1) ఐక్యరాజ్యసమితి
2) సార్క్
3) యునిసెఫ్ 4) ఐఎల్‌వో

6. **2001లో ప్రారంభించిన సర్వశిక్షా అభియాన్ కార్యక్రమంలో భాగం కాని అంశం?**
1) బాల్యవివాహాల నిర్మూలన
2) బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన
3) వలసల నివారణ
4) పేదరిక నిర్మూలన

7. **2001లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన సబల కార్యక్రమం లక్ష్యం కానిది?**




1) 11 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార బాలురకు పౌష్టికాహారాన్ని అందించడం, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం
2) 11 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార బాలికలకు పౌష్టికాహారాన్ని అందించడం
3) సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమంలో (ఐసీడీఎస్) భాగంగా కౌమార బాలికలకు పౌష్టికాహారాన్ని అందించడం
4) బాలికల పట్ల లింగ వివక్షను నిర్మూలించి, బాలికలు స్వతంత్రంగా జీవించేందుకు కావలసిన వాతావరణాన్ని కల్పించడం

8. **కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించిన సుకన్య సమృద్ధి యోజన ఉద్దేశం?**
1) బాలికలు ఉపాధిని పొందే విధంగా నైపుణ్య శిక్షణను అందించడం
2) 10 సంవత్సరాల్లోపు బాలికల పేరు మీద బ్యాంక్ లేదా పోస్టాఫీసులో ఖాతా తెరిచి నెలకు కనీసం వెయ్యి రూపాయల చొప్పున 14 సంవత్సరాలు పూర్తయ్యే వరకు డిపాజిట్ చేసుకునే అవకాశాన్ని కల్పించడం
3) 14 సంవత్సరాల్లోపు బాలికల పేరు మీద బ్యాంక్ లేదా పోస్టాఫీసులో ఖాతా తెరిచి నెలకు కనీసం రూ.2 వేల చొప్పున 21 సంవత్సరాలు పూర్తయ్యే వరకు డిపాజిట్ చేసుకునే అవకాశాన్ని కల్పించడం
4) బాలికల ఆరోగ్య సంరక్షణ, సామాజిక భద్రత, వివాహం, ఉపాధి కల్పన, ఆత్మగౌరవంతో జీవించే అవకాశాలను కల్పించేందుకు రూ.500 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం

9. **బాలికల జననం పట్ల ప్రజల దృక్పథాల్లో మార్పు తేవడం కోసం కేంద్ర ప్రభుత్వం 1997లో ప్రారంభించిన పథకం?**
1) బాలికల సంరక్షణ పథకం
2) బాలికా సమృద్ధి యోజన
3) బాలికా ప్రోత్సాహక పథకం
4) బాలికా మహోత్సవ యోజన

10. స్టేట్‌మెంట్స్
ఎ. మెటర్నల్ పెరినాటల్ చైల్డ్ డెత్ సర్వైలెన్స్ సాఫ్ట్‌వేర్‌ను 2021లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూపొందించింది
బి. జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే-5 (2019-20) ప్రకారం దేశంలో శిశు మరణాల రేటు 26.4
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

11. **కౌమార బాలికల ఆరోగ్య సంరక్షణ, కౌన్సెలింగ్ కోసం కౌమార మిత్ర ఆరోగ్య చికిత్సా కేంద్రాలు, యువ క్లినిక్‌ల ఏర్పాటుకు సంబంధించి 2014లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమం
2) రాష్ట్రీయ కిశోర యోజన
3) రాష్ట్రీయ కిశోర పరియోజన
4) రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య పరియోజన

12. **పోక్సో యాక్ట్-2012 అమలు తీరును పర్యవేక్షించే కమిషన్?**
1) జాతీయ మహిళా కమిషన్
2) బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్
3) బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర కమిషన్
4) జాతీయ మానవ హక్కుల కమిషన్

13. స్టేట్‌మెంట్స్
ఎ. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యపై పరిశోధన కోసం కేంద్ర ప్రభుత్వం చౌటుప్పల్‌లో రీజినల్ ఫ్లోరైడ్ మిటిగేషన్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు
బి. తాగునీటి సరఫరా, ఫ్లోరోసిస్ నివారణ లక్ష్యంగా 1986లో రాజీవ్‌గాంధీ జాతీయ తాగునీటి మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

14. **సరికాని అంశాన్ని గుర్తించండి?**
ఎ. 2008-09లో ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ జాతీయ కార్యక్రమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకాశం జిల్లాలో ప్రారంభించింది
బి. నాగపూర్‌లో ఉన్న నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డీఫ్లోరిడేషన్ ప్రక్రియ (నల్లగొండ టెక్నిక్)ను రూపొందించింది
సి. హైదరాబాద్‌లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థ ఫ్లోరోసిస్ తీవ్రతను తగ్గించే కమ్యూనిటీ బేస్డ్ మెంబ్రేన్ సిస్టమ్‌ను రూపొందించింది
డి. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం ఎంవీ ఫౌండేషన్ జలసాధన సమితి ద్వారా ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తుంది
**సరికాని అంశాలను గుర్తించండి?**
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, డి

15. **ఏ రకమైన రాతినేలలు ఉన్న భూగర్భ జలాల్లో ఫ్లోరిన్ మోతాదు ఎక్కువగా ఉంటుంది?**
1) గ్రాఫైట్ నేలలు 2) గ్రానైట్ నేలలు
3) లేటరైట్ నేలలు 4) లిగ్నైట్ నేలలు

16. **తెలంగాణ వాటర్ గ్రిడ్ వ్యవస్థను ఎప్పుడు ప్రారంభించారు?**
1) 2014 2) 2015
3) 2016 4) 2017

17. **2016లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జల నమూనా అధ్యయన కమిషన్ నివేదిక ప్రకారం తెలంగాణ ఫ్లోరైడ్ సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్న జిల్లాలు వరుసగా...**
1) నల్లగొండ, ఆదిలాబాద్
2) ఆదిలాబాద్, నల్లగొండ
3) నల్లగొండ, మహబూబ్‌నగర్
4) మహబూబ్‌నగర్, నల్లగొండ

18. **తాగేనీటిలో ఫ్లోరైడ్ మోతాదు ఎంత మొత్తం దాటితే క్రిప్లింగ్ ఫ్లోరోసిస్ (శాశ్వత వైకల్యం) ఆరోగ్య సమస్య తలెత్తుతుంది?**
1) 10 మి.గ్రా/లీ.
2) 12 మి.గ్రా/లీ.
3) 15 మి.గ్రా/లీ
4) 20 మి.గ్రా/లీ.

19. స్టేట్‌మెంట్స్
ఎ. వలస అనేది ఒక రకమైన భౌగోళిక గతిశీలత
బి. రావెన్‌స్టీన్ వలస న్యాయ సూత్రం ప్రకారం ప్రధానంగా ఆర్థికపరమైన కారణాలు వలసలను ప్రోత్సహిస్తాయి
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

20. **వలస ప్రక్రియ అనేది వయస్సు, లింగ భేదం, సామాజిక వర్గాల ఆధారంగా మారుతుందని పేర్కొనే మధ్యంతర అవరోధాల నమూనాను ప్రతిపాదించింది?**
1) ఎవరెట్ లీ 2) రాబిన్‌సన్
3) స్టీవెన్‌సన్ 4) కల్నల్ మోహన్ సింగ్

21. **ఒక సంవత్సర కాలంలో ఒక నిర్దిష్ట ప్రాంతంలోకి వలస వచ్చిన వారిని ఆ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వలసవెళ్లిన వారి మొత్తం సంఖ్యను ఏమంటారు?**
1) నికర వలస 2) స్థూల వలస
3) దేశీయ వలస 4) తాత్కాలిక వలస

22. **ఆఫ్రికా ఖండం నుంచి ఆసియా ఖండానికి ప్రజలు వలసపోవడాన్ని ఏమని పేర్కొంటారు?**
1) అంతర్జాతీయ వలస
2) ఖండాంతర వలస
3) విదేశీ వలస
4) అంతర్గత వలస

23. **ప్రపంచీకరణ నేపథ్యంలో ఉపాధి కోసం ప్రజలు ఒక దేశం నుంచి మరో దేశానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా వలసపోవడాన్ని ఏమంటారు?**
1) సీమాంతర శ్రామిక వలస
2) ఖండాంతర శ్రామిక వలస
3) స్వేచ్ఛా శ్రామిక వలస
4) ప్రపంచీకరణ వలస

24. **గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఏకపక్షంగా జరుగుతున్న వలసలను నివారించే ప్రయత్నంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2004లో ప్రారంభించిన పథకం?**
1) భారత్ నిర్మాణ్
2) పురా
3) గ్రామీణ్ వికాస్
4) గ్రామీణ్ కౌసల్య యోజన

25. కేంద్ర ప్రభుత్వం 2020లో ప్రారంభించిన గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్ ఉద్దేశం?
1) వలస కార్మికులకు వారి స్వస్థలంలోనే ఉపాధిని కల్పించడం
2) వలస కార్మికులకు నైపుణ్యాలను పెంపొందించి ఆర్థిక భద్రతను కల్పించడం
3) వలస కార్మికులకు సాంకేతిక అంశాల పట్ల అవగాహన కల్పించి అంతర్జాతీయ అవకాశాలను కల్పించడం
4) వలస కార్మికులకు ఉపాధితో పాటు ఆహార భద్రతను కల్పించడం

26. **కరోనా సంక్షోభ సమయంలో విదేశాల్లో ఇబ్బందుల్లో ఉన్న భారతీయులు, వలస కార్మికులను సముద్ర మార్గం ద్వారా స్వదేశానికి తీసుకురావడం కోసం 2020లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) ఆపరేషన్ మైగ్రేషన్
2) ఆపరేషన్ సముద్ర సేతు
3) ఆపరేషన్ సముద్ర మార్గ్
4) వందే భారత్ మిషన్

27. **వీధి వ్యాపారులు తమ వ్యాపారాన్ని పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం?**
1) పీఎం స్వనిధి పథకం
2) భారత్ స్వనిధి పథకం
3) పీఎం మైగ్రెంట్ పథకం
4) పీఎం భారత్ స్వాభిమాన్

28. **తెలంగాణ నుంచి కార్మికులు ప్రధానంగా ఏ దేశాలకు వలసపోతున్నారు?**
1) అమెరికా
2) ఆస్ట్రేలియా
3) కెనడా
4) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్

29. **కేంద్ర ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ చట్టాన్ని ఎప్పుడు రూపొందించింది?**
1) 1982 2) 1983
3) 1984 4) 1985

30. **కనీస వేతనాల చట్టాన్ని రూపొందించిన సంవత్సరం?**
1) 1972 2) 1973
3) 1974 4) 1975

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-4, | 4-3, |
| 5-2, | 6-4, | 7-1, | 8-2, |
| 9-2, | 10-4, | 11-1, | 12-2, |
| 13-4, | 14-4, | 15-2, | 16-3, |
| 17-2, | 18-1, | 19-3, | 20-1, |
| 21-2, | 22-2, | 23-1, | 24-2, |
| 25-1, | 26-2, | 27-1, | 28-4, |
| 29-2, | 30-3. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

